




# జోర్దార్

JORDAR TELUGU DAILY PAPER

జాతీయ, సామాజిక, సాంస్కృతిక, తెలుగు దినపత్రిక








సంపుటి :03 సంచిక:345 పేజీలు :04 ధర :03/- ఆదివారం 08 డిశంబర్ 2024 www.epaperjordartelugudaily.com Teltel01974


# దొంతి మాధవరెడ్డి అను నేను.



**ఎమ్మెల్యేగా స్థానిక ప్రజలకు అండగా ఉంటా.**

**నర్సంపేట జోర్దార్ ప్రతినిధి**

ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అన్ని వర్గాల ప్రజలను ఏకీకృతం చేస్తూ అభివృద్ధి దిశగా వెళుతున్న ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరకాలం దిగ్గజంగా పూర్తి చేసుకుంది.నర్సంపేట నియోజకవర్గ ప్రజల సహకారం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహకారంతో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసి నియోజవర్గాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తూ ముందుకు వెళు_త్నాం.కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశీర్వాదం,ప్రజా ప్రభుత్వం యొక్క నాయకత్వంలో రానున్న రోజుల్లో నర్సంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తానని హామీ ఇస్తున్నాను. ఇట్లు మీ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

# నూతన ఎంఈఓ బాధ్యతలు స్వీకరించిన సునీత రాణి

**భీమదేవరపల్లి జోర్దార్ విలేఖరి**

భీమదేవరపల్లి మండలం నూతన ఎంఈఓ గా నియామకమైన ఎం.సునీత రాణి నేడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. కొత్తకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం గా పనిచేసిన ఈమె ఇప్పటివరకు మండల నోడల్ విద్యాధికారిగా పనిచేశారు. మండల విద్యా వనరుల కేంద్రంలో నేడు మాజీ ఎంఈఓ వెంకటేశ్వరరావు నుండి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సునీత రాణి మాట్లాడుతూ.. అత్యంత సుదీర్ఘకాలం నుండి స్థానిక మండలంలో జిహెచ్ఎం గా కొనసాగుతున్న పరిస్థితులలో నేడు ఎంఈఓ గా నూతన బాధ్యతలు స్వీకరించాల్సి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. అయితే తన విధి నిర్వహణలో అందరూ సహకరించాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు శ్రీనివాసరెడ్డి, సునీత , రాజేందర్ రెడ్డి , సురేందర్ రెడ్డి టీపిటిఎఫ్ నాయకులు కొమురయ్య,బిక్షపతి ,రాజేంద్రం జిహెచ్ఎంలు ప్రభాకర్, రమాదేవి, ప్రభావతి కార్యాలయ సిబ్బంది మహేందర్, రాజన్ నాయక్ హిమ సాగర్ మరియు పలువురు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.











# భీమదేవరపల్లి లో ప్రారంభమైన సీఎం కప్ పోటీలు

**భీమదేవరపల్లి జోర్దార్ విలేఖరి**










తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అట్టహాసంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2024 పోటీలు గ్రామస్థాయి లో నేడు భీమదేవరపల్లి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్తానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేందర్ మరియు జిహెచ్ఎం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రారంభమైనాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నిర్వహిస్తున్న ఈ పోటీలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ .మోహన్ వివిధ క్రీడలను నిర్వహించి మండల స్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులను గుర్తించి ఒలంపిక్ స్థాయి దాకా వారిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహిస్తున్నదని తెలిపారు. క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గ్రామస్తులు అందరూ ఉల్లాస వాతావరణం లో ఈ పోటీలో పాల్గొనాలని కోరారు.

ఎంఈఓ సునీత రాణి మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అని, క్రీడలు శారీరక దారుఢ్యాన్ని ఇనుమడింపజేస్తాయని తెలిపారు. తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ మైదానంలో క్రీడాకారులను పరిచయం చేస్తూ సీఎం కప్ పోటీలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కేజీబీవీ వ్యాయామ ఉపాధ్యాయురాలు శారద, సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రజినీకాంత్, కోచ్ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎన్ఆర్ఐ దంపతుల వివాహ వార్షికోత్సవ కానుక

**హనుమకొండ జోర్దార్ ప్రతినిధి**





ఎన్నారై దంపతులు బడుగు శ్రీకర్- బడుగు భావన వారి వివాహదినోత్సవం సందర్భంగా

కాజీపేట (జాగీర్ ) దర్గాలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత మరియు ఉర్దూ మీడియం పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, బిస్కెట్ ప్యాకెట్స్,వేఫర్స్ లను తమ ప్రతినిధి రామకృష్ణ ద్వారా పంపిణీ చేశారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎమ్.ఎమ్ స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించు కోవాలని,తమలో ఉన్న అంతర్గత సామర్థ్యాలను ఉపయోగించుకొని రాణించాలని, ఆసక్తి ఉన్న రంగాన్నే ఎన్నుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఆత్మన్యూనతా భావాన్ని వీడి,క్రమశిక్షణ,పట్టుదలతో గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివి,ఉన్నతస్థాయికి ఎదిగి ఇతరులకు సహాయం చేయాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ఎమ్ఎమ్.స్వామి మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు సహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో యుపిఎస్ (ఉర్దూ మీడియం),ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చాంద్ సుల్తాన,యం.రత్నాకుమారి, హైస్కూల్ స్టాఫ్ సెక్రటరి కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమాదేవి,మేరి,మునవర్ హుస్సేన్, సుమలత,సతీష్ పాల్ ,రాజు,రాంగోపాల్,శంషుద్దీన్,రాహుల్,వ ఐనవర్ యాస్మిన్ ,శాద్మిన్ భానో, విజయ, ధనలక్ష్మి ,స్వర్ణ మేరీ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలోనే సుఖ ప్రసవం.

**మోహన్ రెడ్డి హెల్త్ఎడ్యుకేటర్**

**(జమ్మికుంట జోర్దార్ నిఘా విభాగం )**



ఈరోజు జమ్మికుంట పట్టణంలోని పిట్టలవాడ అంగన్వాడీ కేంద్రంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి గర్భవతులకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే సుఖ ప్రసవం కావాలని అవగహన కల్పించినారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే సేవల గురించి మరియు పరీక్షల గురించి గర్భవతులకు క్లుప్తంగా విరించి చెప్పినారు. గర్భవతులు పోషకహారం తీసుకోవాలని, అదేవిధంగా ఐరన్ ఎక్కువగా లభించే ఆకుకూరలు, పండ్లు, బెల్లం పట్టిలు, గ్రుడ్లు, పాలు మొదలగునవి తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గర్భవతులకు మరియు పాలిచ్చే తల్లులకు, తల్లి పాల ప్రాముఖ్యత గురించి, తల్లి పాలలో వుండే పోషకాల గురించి సవివరంగా తెలియపర్చినారు. 6 నెలల వరకు కేవలం తల్లి పాలే ఇవ్వాలన్నారు. ఆ తర్వాత తల్లి పాలతో పాటు అనుబంధ ఆ హారం పిల్లలకు ఇవ్వాలన్నారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకి రోగనిరోధక శక్తి పెరుగుతుంది, జబ్బులకు గురికాకుండా ఉంటారని, నీళ్ల విరోచనాలు, న్యూమోనియా వంటి జబ్బులు రాకుండా రక్షింపబడుతారు అన్నారు. తల్లి, బిడ్డకి పాలు ఇవ్వడం వల్ల, తల్లికి బిడ్డకి ప్రేమ, ఆప్యాయత, అనురాం, అనుబంధం పెరుగుతాయి. అదేవిధంగా తల్లి కి రొమ్ము క్యాన్సర్, గర్భషాయ క్యాన్సర్ వంటివి రావు అన్నారు. బిడ్డకి బిడ్డకి ఎడం ఉండడం కొరకు మరియు తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉండాలంటే తప్పకుండా తల్లి పాలు ఇవ్వాలన్నారు గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమాన్ని మరియు పిల్లలు అన్నప్రాసన కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన్నారు.

ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆరోగ్య మహిళా కార్యకర్తలు సాజిదా పర్వీన్, రాధా, అంగన్వాడీ టీచర్ కవిత, ఆశాకార్యకర్త సుజాత, ఆయా తిరుమల మరియు గర్భవతులు, పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు

# జాతీయ పురస్కారానికి మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి లక్ష్మీ నరసయ్య...

**(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)**

.... దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ క్రాంతి కార్ సావిత్రిబాయి పూలే అవార్డుకు..కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి లక్ష్మీ నరసయ్య ఎంపికయ్యారు... గత రెండున్నర దశాబ్దాల నుంచి ప్రజాసేవలో నిమగ్నమై. పేదవారికి ఉచిత విద్య... సంవత్సరం పాటు టీచరుగా ఉచితంగా విద్యార్థులకు అందించారు... పేదవారి పెళ్లిళ్లకు సహాయం చేయడం.. దళిత పేద విద్యార్థులకు ఫీజులు కట్టడం.. అంబేద్కర్ ఆలోచన విధానంతో రాజ్యాధికారం అనేది ప్రధాన తాళపు చెవి అని కన్నాలఎంపీటీసీగా సీటులో విజయం సాధించి ప్రజాభిమానం సంపాదించారు... నేత్రదానము పట్ల అవగాహన కల్పించి నేత్రదానం చేసేలా కుటుంబాలను ఒప్పించారు... తన ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. తన అత్తమ్మ మామల పేరు మీద చలివేంద్రములు స్థాపించడం జరిగింది. అన్నదానాలు చేయడం.. అలాగే సాంస్కృతిక సేవా భక్తి రస ప్రధాన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న మహిళగా పేరు సంపాదించారు.. తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర మరువలేనిది... తన భర్త పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేసినప్పుడు తెలంగాణ ఉద్యమమే గొప్పదని భర్త అడుగుజాడల్లో నడిచిన గొప్ప ధైర్యశాలి... అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం.. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.. తన భర్తకు ఉద్యోగం కల్పించకపోయినా కనికరించకపోయిన.. కుటుంబాన్ని ముందుకు తీసుకెళుతున్న నడిపిస్తున్న



గొప్ప నాయకురాలికి ఈ అవార్డు రావడం పట్ల బంధువులు మిత్రులు. ప్రజాప్రతినిధులు స్నేహితులు అందరూ చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారు...

# సామాజిక సేవకుడు... సమాజానికి వారధి



అవార్డు గ్రహీత. సర్వర్ అహ్మద్ .

(జోర్దార్ ప్రతినిధి ములుగు జిల్లా. )







వరంగల్ ఉమ్మడి జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణములో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్దంతి సందర్భంగా ఖమ్మం జిల్లా అశ్వరావుపేట లో సబ్మినిస్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వర్తించిన శ్రీరాముల శ్రీనివాస్ పోలీసుల అధికారుల వేధింపుల వల్ల ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. వీరి జ్ఞాపకార్థం శ్రీరాముల శ్రీనివాస్ మెమోరియల్ అవార్డుకు లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు,కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక కార్యక్రమాలలో గత 30 సంవత్సరాలుగా సమాజానికి సేవలందిస్తున్న ఎండి సర్వర్ అహ్మద్ ని ఈ అవార్డుకు ఎంపిక చేసి ఈరోజు అవార్డును ప్రధానం చేయడం జరిగింది రూపాయలు పదివేల 116 నగదు పారితోష్కం మెమొంటో ఘనంగా పూలమాలతో షాలువాలతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగపాణి మాట్లాడుతూ నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యలు అభ్యసించి అకాల మరణం పొందిన శ్రీరాముల శ్రీనివాస్ గారు అందరికీ ఆదర్శం వారిని అందరూ పూర్తిగా తీసుకొని వారి యొక్క వారు చేసినటువంటి సేవలను మరిస్తూ ఉన్నతమైనటువంటి లక్ష్యంతో సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఉన్నత విలువలతో కూడినటువంటి సమాజం ఉద్భవించుటకు అందరు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నల్లబెల్లి శ్రీనివాస్ గుప్తా టిఆర్ఎస్ నాయకులు ఊడుగుల ప్రవీణ్ మాజీ సర్పంచి నానబోయిన రాజారాం మాజీ సర్పంచులు కోటిలింగాచారి అమరేందర్ ప్రజా సంఘాల నాయకులు పరికి కోరనల్ గుబరాజు, బొట్ల నరేష్ సీనియర్ పాత్రికేయులు నల్లబెల్లి సాంబయ్య ఎక్స్ సర్పంచ్ గట్టు కుమారస్వామి, కలం ఫౌండేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పెండ్యాల సలేందర్, అయ్యగారు పోలోజు రాజమౌళి, బీహెచ్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ వర్ధంతిని మరిచిన కేయూ అధికారులు....?

**కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి పై**

**విద్యార్థి సంఘాల ఆగ్రహం....**

**'గో బ్యాక్ రిజిస్ట్రార్' అంటూ**

**నినాదాలు....**

**గంట సేపు నెలకొన్న ఉత్కంఠ....**

**కాకతీయ విశ్వవిద్యాలయంలో**

**అంబేద్కర్ వర్ధంతి వివాదం %-%**

**విద్యార్థి సంఘాల ఆగ్రహం....**

**క్షమాపణలు చెప్పిన రిజిస్ట్రార్...**

(హనుమకొండ జోర్దర్ ప్రతినిధి)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని మరిచిన కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) అధికారులు విద్యార్థి సంఘాల నిరసనలకు కారణమయ్యారు. ప్రతి ఏడాది అధికారికంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం నిర్వీర్యం చేయడం, యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి నిర్లక్ష్యం స్పష్టంగా బయటపడింది. అంబేద్కర్ ఆశయాలను పాటించడంలో వైఫల్యం చూపుతున్న యూనివర్సిటీ పాలనపై విద్యార్థి సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి.

**అంబేద్కర్ వర్ధంతిని విస్మరించిన యూనివర్సిటీ**

ప్రతి ఏడాది యూనివర్సిటీ ఎస్సీ/ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఎస్.డీ.ఎల్.సీ.ఈ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఆశయాలను గుర్తు చేసుకునే ఈ కార్యక్రమానికి ఈ ఏడాది ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు చేయలేదు. ఉదయం 11 గంటల వరకు యూనివర్సిటీ నుండి ఎటువంటి సర్క్యులర్ విడుదల కాకపోవడం, అధికారులు అలక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తి రేపింది.

**విద్యార్థి సంఘాల ఆందోళన...**

ఉదయం 10 గంటలకు ఎస్.డీ.ఎల్.సీ.ఈ వద్దకు చేరుకున్న విద్యార్థి సంఘాల నాయకులు కార్యక్రమం కోసం ఎదురు చూసినప్పటికీ, అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో ఆందోళనకు దిగారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి 11:45 గంటలకు హడావిడిగా అక్కడికి చేరుకున్నప్పుడు, విద్యార్థులు "గో బ్యాక్ రిజిస్ట్రార్", "మల్లారెడ్డి రాజీనామా చేయాలి", "అంబేద్కర్ ద్రోహి" వంటి నినాదాలతో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల నిరసన కారణంగా రిజిస్ట్రార్ దాదాపు గంట పాటు పూలమాల వేసేందుకు విఫలమయ్యారు.

**గతంలో కూడా ఇదే తంతు...**

గతంలో ఒకసారి కూడా కేయూ అధికారులు ఇదే తీరు చూయించారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ.ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించాల్సి వుండగా అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేసే సమయంలో సరైన సంఖ్యలో దండలు లేకపోవడంతో అందరూ అవాక్కయ్యారు. ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ ను వీసీ రిజిస్ట్రార్ లు ప్రశ్నించగా వెంటనే ఒక సీనియర్ ప్రొఫెసర్ దండలు తీసుకురావడంతో అప్పటి మాజీ వీసీ రమేష్, రిజిస్ట్రార్, ఇతర కొందరు సీనియర్ ప్రొఫెసర్లు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత కొన్ని రోజులకు సెల్ డైరెక్టర్ ను మార్చారు.

విద్యార్థి సంఘాల నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూనే, యూనివర్సిటీ ఉన్నతాధికారులు అంబేద్కర్ ఆశయాలను పాటించడంలో విఫలమయ్యారని తీవ్ర విమర్శలు చేశారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలైన సామాజిక సమానత్వం, విద్యా హక్కు, మరియు నైతిక విలువల ప్రాముఖ్యతను గౌరవించాల్సిన యూనివర్సిటీ పాలకులు వాటిని విస్మరిస్తున్నారని ఆరోపించారు.

**విద్యార్థి సంఘాల డిమాండ్లు....**

ఈ ఘటన అనంతరం విద్యార్థి సంఘాలు కేయూ అధికారులపై తీవ్ర విమర్శలు చేస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ, ఆయన పేరున జరిగే ప్రతి కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించేందుకు యూనివర్సిటీ పాలన మార్గదర్శకాలను అమలు చేయాలని విద్యార్థి సంఘాల నేతలు స్పష్టం చేశారు.

ఈ ఘటన యూనివర్సిటీ పరిపాలనపై తీవ్ర విమర్శలకు దారితీసింది. అంబేద్కర్ ఆశయాలను గౌరవించడంలో విఫలమైన ఈ నిర్లక్ష్యపూరిత వ్యవహారాన్ని విద్యార్థులు తీవ్రంగా ఖండించారు.

# ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేసిన ప్రణవ్...

**పిల్లలతో మధ్యాహ్న భోజనం చేసిన ప్రణవ్...**

(హుజురాబాద్ జోర్దార్ నిఘా పడాల రమేష్).



గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో అన్నిరకాల సౌకర్యాలు చేపడుతున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం నాడు హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక,సైదాపూర్ మండలాల పరిధిలోగల ఎంజెపిబిటి బాలుర పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వసతులపై ఆరాతీసి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. గతానికంటే భిన్నంగా విద్యార్థుల డైట్ విషయంలో అనేక రకాల చర్యలు తీసుకుంటున్నామని,మధ్యాహ్న భోజన విషయంలో ఇంటిని మరిపించేలా మంచి పౌష్టికాహారాన్ని అందజేసేలా కృషి చేస్తున్నామని,పదేళ్లుగా పెరగనటువంటి డైట్,కాస్మోటిక్ చార్జులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 40 శాతం పెంచామని ఇది పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై అవస్థవాలు మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వారు కూడా పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేసిన తర్వాత సౌకర్యాలపై ఆరా తీయాలని సూచించారు. ఈ విషయంలో సంబంధిత అధికారులతో ఇప్పటికే పలుమార్లు మాట్లాడామని నాణ్యత విషయంలో ఎక్కడ తగ్గకూడదని ఇప్పటికే పలు సూచనలు చేసినట్టు ప్రణవ్ తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కాంట్రాక్టర్ల సంబంధాలతో ప్రభుత్వం పై బురద చల్లె ప్రయత్నం చేస్తే చూస్తూఊరుకోమని హెచ్చరించారు. పాఠశాలలను సందర్శించినప్పుడు పిల్లలు,వారి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇది బీఆర్ఎస్ నాయకులు గమనించాలని కోరారు.

# విద్యార్థులు బావి శాస్త్రవేత్తలు గా ఎదగాలి

భూపాల్ పల్లి ప్రతినిధి.



భూపాల్ పల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.

విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంచడానికి సైన్స్ ఫెయిర్లు ఎంతగానో దోహదం చేస్తాయని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఉన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శాంతినికేతన్ హై స్కూల్లో జరుగుతున్న రెండు రోజులపాటు జరిగే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను వారు ప్రారంభించారు. అనంతరం సత్యనారాయణరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత శాస్త్రవేత్తలని ప్రస్తుత కాలంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి రాష్ట్ర కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుండి శాస్త్రీయ వైఖరులు అవలంబించుకోవాలని సైన్స్ ద్వారానే సమాజ పురోగతి సాధ్యం అవుతుందని శాస్త్రీయ పద్ధతిలో విభిన్న ఆలోచనలతో ప్రయోగాలు చేసి అందరి మెప్పు పొందాలని అన్నారు. మన దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందంజలో ఉందని జయశంకర్ జిల్లాలో వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వినూత్న ఆలోచనలతో సైన్స్ కు సంబంధించిన విభిన్న పరిశోధనలు చేసి గుర్తింపు పొందాలని అన్నారు. మరో అతిథి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలకు పదును పెట్టడానికి సైన్స్ ఫేర్ లు ఉపయోగ పడతాయి అని నూతన ఆవిష్కరణలకు నాంది గా నిలుస్తాయని అన్నారు.

వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు సైన్స్ పేరులో ప్రదర్శించిన అన్ని రకాల ఎగ్జిబిట్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల మానసిక వికాసానికి ఉపయోగ పడే క్రీడలు, స్కిల్ డెవలప్మెంట్ కి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది అని అన్నారు. టి.పి.సి.సి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచలను క్రోడీకరించి విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి ప్రాజెక్టులు తయారు చేయాలని అన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ భూపాల్ పల్లి జిల్లా లో జరుగుతున్న రెండు రోజులపాటు జరిగే సైన్స్ ఫేర్ కి అనూహ్య స్పందన రావడం అభినందనీయం అన్నారు. కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి బర్లస్వామి, మండల రవీందర్ రెడ్డి,సిరప అనిల్ కుమార్,ముంజాల రవీందర్,దాట్ల శ్రీనివాస్, మధు,అప్పం కిషన్,రాజేందర్, సాంబ మూర్తి,యం.డి రాజు మహ్మద్,భద్రయ్య, వడుప్ప అధ్యక్షులు సాంబయ్య,స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్,మండల విద్యాధికారి దేవ, అన్ని కమిటీల

కన్వీనర్లు, కో కన్వీనర్లు,సభ్యులు జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాల కేజీబీవీపీ మోడల్ స్కూల్ విద్యార్థులు సైన్స్ ఫేర్ కు పెద్ద ఎత్తున తరలివచ్చినారు. అన్ని విభాగాలలో 380 ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. వివిధ మండలాల నుండి సుమారు 1700 విద్యార్థులు సైన్స్ ఫేర్ ను తిలకించారు.

# శ్రీ సుబ్రమణ్య స్వామినీ దర్శించు కున్న కామిడి సతీష్ రెడ్డి.

పరకాల కల్చరల్ ప్రతినిధి.




హన్మకొండ జిల్లా

పరకాల పట్టణంలో ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ సుబ్రహ్మణ్య జాతర షష్టి సంధర్భంగా ఆలయాన్ని తెలంగాణ సామాజిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి మరియు వారి మిత్ర బృందం తంగళ్ళపల్లి కుమారస్వామి వేల్పుల రాజు, పైడిపాల రమేష్,కంది మల్ల భరత్ దర్శించు కొన్నారు. జాతర సందర్భంగా వారు దేవస్థానంలోని మేధ దక్షిణామూర్తి,కుంకుమేశ్వర్ స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సతీశ్ రెడ్డి మాట్లాడుతూ షష్టి జాతర సందర్భంగా ఆలయాన్ని సందర్శించుకోవడం ఆనందంగా ఉందని, సుబ్రహ్మణ్య స్వామి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు.

# ఆకట్టుకుంటున్న జడల పేట విద్యార్థుల ఎగ్జిబిట్స్.

భూపాల్ పల్లి ప్రతినిధి.



భూపాల్ పల్లి జిల్లా లోని శాంతి నికేతన్ హైస్కూల్లో జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన లో జడల పేట హై స్కూల్ నుండి ఏ .శ్రీవాణి ప్రదర్శించిన కార్బన్ ప్యూరిఫికేషన్ సిస్టం లక్కీ మరియు హరిత్ లు తయారు చేసిన మంకీ గన్ లు అందరిని ఆకట్టుకుంటున్నాయి. గైడ్ టీచర్ ఏ .శరత్ బాబు ఆధ్వర్యం లో విద్యార్థులు వీటిని తయారుచేసి జిల్లా స్థాయి సంస్థలు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో జడల్ పేట గ్రామానికి చెందిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో మీడియా కో ఇన్చార్జిగా ఉన్న కామిడి సతీష్ రెడ్డి విద్యార్థుల స్టాల్ ను సందర్శించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మంకీ గన్ తయారు చేసిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ,గ్రామస్తులు అభినందించారు.

# “తెలంగాణ కల సోనియమ్మ వల్లే సాకారం

**- సోనియమ్మ ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి పయనం**

**- పొన్నం ప్రభాకర్**

**మదర్ ఆఫ్ ద సాయిల్ (తెలంగాణ తల్లి) పుస్తకం ఆవిష్కరించిన మంత్రి**



(హైదరాబాద్, జోర్దార్ ప్రతినిధి రాజేశం గౌడ్).

అసాధ్యం అనుకున్న తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కేవలం సోనియా గాంధీ దృఢ నిశ్చయం, త్యాగ నిరతి వల్లే సాధ్యమయ్యిందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రం సాధనలో సోనియా గాంధీ అమూల్యమైన పాత్రను ప్రతిబింబిస్తూ సీనియర్ జర్నలిస్ట్ పురుషోత్తం నారగొని రాసిన “మదర్ ఆఫ్ ది సాయిల్” పుస్తకాన్ని పొన్నం ప్రభాకర్ గౌడ్ నేడు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సోనియా గాంధీని “తెలంగాణ దేవత” అని కొనియాడారు. “తెలంగాణ కోసం ఆమె చూపిన సంకల్పం, పట్టుదల అనన్యమైనవి. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను సాకారం చేసేందుకు సోనియా గాంధీ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది,” అని ఆయన పేర్కొన్నారు. “తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన ప్రతి పోరాటంలో మన ఆవేదన, ఆశల కోసం సోనియా గాంధీ అందించిన మద్దతు వెలకట్టలేనిది,” అని అన్నారు. ఉద్యమ సమయంలో ఎదురైన సవాళ్లను, ప్రజల ఆవేదనను, పార్టీగా తీసుకున్న నిర్ణయాలను వివరిస్తూ, పొన్నం ప్రభాకర్ ఉద్యమ కాలంలో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. “తెలంగాణ ప్రజల ఆశయాలను సాకారం చేయడానికి సోనియా గాంధీ చూపించిన పట్టుదల తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. కాంగ్రెస్ పార్టీ త్యాగం మరియు సోనియా గాంధీ నాయకత్వంవల్లే రాష్ట్ర కల సాకారం అయ్యిందన్నారు “తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ఎప్పటికీ మరచిపోలేము. సోనియా గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసమే అధికారం కోల్పోయినా వెనక్కి తగ్గలేదు,” అని ఆయన అన్నారు.

అలాగే సోనియా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో సీఎం రేవంత్ రెడ్డి కీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు . “సోనియమ్మ కలల రాష్ట్రాన్ని ఇప్పుడు రేవంత్ రెడ్డి గారు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ప్రాజెక్టులు, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, మహిళా సాధికారతపై దృష్టిపెట్టి సోనియా ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నారు,” అని పొన్నం ప్రభాకర్ అన్నారు. రచయిత సీనియర్ జర్నలిస్ట్ పురుషోత్తం నారగొని తన “మదర్ ఆఫ్ ది సాయిల్” పుస్తకం గురించి మాట్లాడుతూ, ఇది సోనియా గాంధీకి మాత్రమే కాకుండా, కోట్లాది మంది తెలంగాణ ప్రజల కలలు, ఆశయాలకు అంకితమని చెప్పారు. ఈ పుస్తకానికి పరిశోధనతో పాటు సున్నితమైన రచనా శైలి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకు చిన్న ఊరు ...

# పెద్దన్నల కన్న ఊరు రానాపూరు...

**విప్లవ వీరుల పెంచిన ఊరు మన రానాపూరు.**

(జోర్దార్ ప్రతినిధి జబ్బార్ ఖాన్ కమాన్ పూర్)



నాలుగు దశాబ్దాల క్రితం ‘రాడికల్స్’ ఆవిర్భావ పోరాటం నుంచి నేటి మావోయిస్టు దండకారణ్య విప్ల ఉద్యమానికి రాణాపురం రణం బిడ్డలు తొలి పోరు అమరుడు బయ్యపు దేవేందర్ రెడ్డి... డిసెంబర్ 1న అమరుడు ఏ గోలపు మల్లయ్య అలియాస్ మధు కమలాకర్... నాటి రాడికల్స్ (పీపుల్స్ వార్) నేటి మావోయిస్టు పార్టీ విప్లవోద్యమానికి నాలుగు దశాబ్దాల పోరు ప్రతిరూపాలుగా చరిత్రలో మిగిలారు. నాడు బయ్యపు దేవేందర్ రెడ్డి.. అదే బూటక ఎన్కౌంటర్ తో పాపిస్ట్ ప్రభుత్వాలు తుపాకులతో కాల్చి చంపిన ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు.. ఎంచుకున్న మార్గం దోపిడీ పీడనలేని.. మనిషిని మరో మనిషి దోచుకో వీలు లేని.. సమసమాజం కావాలనే లక్ష్యం.. నీ బాంచన్ కాల్మొక్తా.. దొరతనం బానిస బతుకులు.. వద్దంటూ పిడికిలెత్తి పీడిత ప్రజల పక్షాన పోరు ఎర్రజెండా ఎత్తినందుకే రాజ్య హింస దేవన్న, మల్లన్నలను బలి తీసుకుంది... అయితే ఇప్పటివరకు మావోయిస్టు ఉద్యమంలో తల్లిదండ్రులను కుటుంబాలను రక్త సంబంధాలను సుఖ సంతోషాలను వదిలి.. ప్రజల కోసం.. జన పోరుబాటలో నడుస్తూ.. నూతన సమాజం కోసం జనం దండు కట్టి జనతా సర్కారు రుచి చూపిస్తూ దోపిడి పాలకుల దోపిడీ విధానాలను ఎండగడుతూ నాలుగు దశాబ్దాల క్రితం జగిత్యాల పెద్దపల్లి పల్లెల్లో పుట్టిన రాడికల్స్ పోరు 13 రాష్ట్రాలకు పైగా దండకారణ్యంలో సాగుతూ ఎర్ర దండె ఎగిసిపడుతూ.. ముందుకు సాగుతూనే ఉంది. దోపిడి ప్రభుత్వాలు.. అడవుల ఖనిజ సంపదను దోచుకోవడం కోసం.. జన పోరు బిడ్డలను.. బూటకు ఎన్కౌంటర్ల పేరు ఒక మారుస్తూనే ఉన్నారు... ఇందులో రాడికల్స్ దేవన్న నుంచి మావోయిస్టు మల్లన్న ఎన్కౌంటర్ల పేర హతమార్చినప్పటికీ.. వారి ఆశయాల లక్ష్యాలు... సాగుతున్న సాయుధ రైతాంగ దండకారణ్య నేలల్లో పోరుమొలకల్కె. పీడత జనుల పోరు దిక్సూచి లవుతునే ఉంటారు.. విప్ల ఉద్యమాల బాటలో వెళ్ళిన వాళ్ళు ఎందుకు వెళ్లారు... ఎందుకు వెళ్లాల్సి వచ్చింది..... అనే ప్రశ్నలకు.. రణం పోరు ఊరు రాణాపురం బిడ్డలు దేవన్న మల్లన్న నాలుగు దశాబ్దాల పోరు జవాబు పేజీలు.. రాణాపురంలో ధనికరైతు కుటుంబంలో పుట్టి జమ్మికుంట ఆదర్శ కాలేజీలో డిగ్రీ చదువుతూ అదే సమయంలో రాడికల్స్ సిద్ధాంతాలకు ఆకర్షితులయ్యారు. 1974-75 వరకు దేశంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించడంతో నేతృత్వంలో నడుస్తున్న సిపిఐ ఎమ్మెల్సీసి ఓసీ అనుబంధ ప్రజా సంఘాల సానుభూతిపరులు నేతలు అజ్ఞాతంలోకి వెళ్లారు. తిరిగి ఇందిరా సర్కారు పడిపోయి జనతా సర్కారు రావడంతో 1976 నుంచి 78 వరకు రాడికల్స్ పోరాటాలు ఊపందుకున్నాయి. జగిత్యాలలో దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన పోరు జగిత్యాల జైత్రయాత్రకు వేదిక అయింది.

పెద్దపెల్లి తాలూకాలో ఇది సమయంలో బయపు దేవేందర్ రెడ్డి రానాపూర్ కన్నాల శివారు ఎనిమిది వందల ఎకరాల పరం పోగు భూములలో దొరలు ఆక్రమించిన 1300 ఎకరాల భూములలో ఎర్రజెండాలు పార్టీ రైతు కూలీలచే ఎడ్ల నాగళ్ళు కట్టించి రైతు కూలీలకు అప్పగించారు. దేవన్న ఈ పోరు పెద్దపెల్లి తాలూకాలో 60 గ్రామాలలో రాడికల్స్ సంఘాల నిర్మాణం జరిగేందుకు నాంది పలికింది. వేలాది మంది రైతు కూలీలు యువకులు మహిళలు నాగేటి చాళ్లలో పలుగు పారాపట్టి దేవన్న ముందు నడవగా రైతు

కూలీల దండు కదులుతూ భూస్వాముల దొరల దొరతనాన్ని మట్టి కనిపించడంతో పల్లెలు విడిచి దొరలు భూస్వాములు పట్నాలకు పరారయ్యారు. ఆనాటి ప్రభుత్వాలు సాయుధ పోలీసులను పెద్దపల్లి తాలూకా పల్లెల్లో నింపి అనేక చిత్రహింసలు పెడుతూ నిబంధాన్ని అమలు చేసిన దేవన్నను జనం కంటికి రెప్పలా కాపాడుకున్నారు. 1982 ఫిబ్రవరి 22న ప్రస్తుత ధర్మారం మండలం ఖిల వనపర్తిలో పార్టీ సానుభూతిపరుని ఇంట్లో జ్వరంతో షెల్టర్ తీసుకోగా పోలీసులు భూస్వాములు కుట్ర పని వలపన్ని షెల్టర్ ఇచ్చిన యజమానిని లోబర్చుకొని కోవర్ట్ మార్చి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అప్పటి రామగుండం ఎస్ఐ ప్రకాష్ రెడ్డి అస్వస్థకు గురై జ్వరంతో బాధపడుతున్న బయపు దేవేందర్ రెడ్డిని అరెస్టు చేసే అవకాశం ఉ న్నప్పటికీ తుపాకులతో కాల్చి చంపి ఎన్కౌంటర్ కట్టు కథ అల్లారు. పౌర హక్కుల సంఘాల నేతలు నిజ నిర్ధారణ చేసి బూటకపు ఎన్కౌంటర్లో చంపారని అనాడు రుజువు చేశారు.

దేవన్న ఎన్కౌంటర్ నాటికి బాల్యం వీడని ఏ గొలపు మల్లయ్య అలియాస్ కమలాకర్ ఏలియాస్ మధు కోటి అన్ని వసతులు ఉండి తన సుఖాలను వదిలి పేద రైతు కూలీ ప్రజల కోసం పోరాట పిడికిలి ఎత్తి పోరు బాటలో కదిలినందుకు ప్రభుత్వ పాలకుల రాజ్యహింస పాపిస్టు చర్య బాల్యం మనసులో ఆలోచింపజేసింది. ఆ ఆలోచన మనసులో సుదులు తిరుగుతున్న సమయంలోనే అమరుడువైపు దేవేందర్ రెడ్డి జ్ఞాపక విగ్రహాన్ని రానాపూర్ గ్రామంలో అనాటి పీపుల్స్ వారు పార్టీ ప్రతిష్టించింది. భూటకపు ఎన్కౌంటర్లో దేవేందర్ రెడ్డిని చంపిన పాపిస్తూ ప్రభుత్వ పాలకులు దేవన్న స్మారక విగ్రహాన్ని చూసి జడ్చుకున్నాయి. దేవన్న విగ్రహాన్ని ధ్వంసం చేశాయి.. ఇప్పటికి శిథిలాలు ఆఫీస్ కి ప్రభుత్వాల గుర్తు చేసేందుకు మిగిలే, ఉన్నాయి. ఏ గోలపు మల్లన్న ను పీపుల్స్ వార్ పోరు లోకి లాగింది. అమదుదేవన్న ఆశయాలు అడుగులో అడుగు వేశారు. నువ్వు మీసం పొల్లగాడు మల్లన్న పోరు పిడికిలెత్తి సాయి దుడ్కె ఎర్ర బాటలో చత్తీస్గఢ్ దండకారణ్య రగల్ జెండా ఉద్యమానికి మడమ తిప్పని వీర గెరిల్లాగా ఎదిగారు. మావోయిస్టు పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతలను బొల్స్ వీక్, స్పిర్ట చదువు అధ్యయనం పోరాటం యుద్ధ వ్యూహాలు ప్రతి వ్యూహాలలో పార్టీ నాయకత్వం ఇచ్చిన తర్ఫీదులో విజేతగా నిలుస్తూ మావోయిస్టు పార్టీలో 40 సంవత్సరాల కాలంలో ఆరితేరిన వీర గెరిల్లా యోదునిగా గుర్తించబడ్డారు. నిన్నటి ములుగు ఎన్కౌంటర్లో ఏ గోలపు మల్లయ్య అలియాస్ మధు కమలాకర్ మృతి చెందే వరకు ఈ ప్రాంతంలో అతనుఎవరో తెలవదు.. ఎన్కౌంటర్ అనంతరం.. ఏగులపు మల్లయ్య అలియాస్

మధు కమలాకర ఎన్కౌంటర్లో చంపిన తీరుపై బయటికి నోరు విప్పకున్నా.. గూడు కట్టుకున్న గుండెల్లో... ప్రజల కోసంపోరు బాట పట్టిన మల్లన్న.. మల్లన్న లాంటి జనపోరు బిడ్డల అప్రకటిత హత్యలపై పెదవి దాటని ప్రశ్నలు.. పాపిస్ట్ ప్రభుత్వాల పై దూసుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి. నాకు దేవన్న.. నేడు మల్లన్న.. ఎందుకోసం అమరులయ్యారో ఈ తరం బుద్ధి జీవులు మేధావులు విజ్ఞానవంతులు దేవన్న మల్లన్న లాంటి వాళ్ళ రక్తంతో తడిసిన నేలపై బీటలు వారిన రక్తపు పలకలను తడవడమే ముందున్న కర్తవ్యం అనేది గుర్తించే వాళు ్ళ ఎందరో ఉన్నారు. రానాపూర్ నుండి ఎన్కౌంటర్లో పశువులు బాసిన వారందరూ పరిస్థితిల ప్రభావంతో లొంగిపోయిన వారు మరికొందరు. కాగా ఈ ఊరు విప్లవ బిడ్డలకు కన్న ఊరు రాణాపూరు.

# కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

**మెస్ సమస్యలను పట్టించుకోని యూనివర్సిటీ వి సి.**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్.**

(హనుమకొండ జోర్దార్ ప్రతినిధి)

యూనివర్సిటీ విద్యార్థుల మెస్ సమస్యలను పరిష్కరించి, నాణ్యమైన భోజనం అందించాలని హనుమకొండ జిల్లా ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు.

శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు,

కాకతీయ యూనివర్సిటీ కమిటీ అధ్యక్షుడు పురుషోత్తం, సాయి కిరణ్ ఆధ్వర్యంలో బాయ్స్ కామన్ మెస్ ను సందర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం యూనివర్సిటీ అధికారులు అందించడం లేదని, అన్నం పలుకు పలుకు గా, ముద్దగా ఉంటుందని, సగానికి సగం మంది విద్యార్థులు మెస్ లో తినకుండా డబ్బులు పెట్టి బయట తింటున్నారని, యూనివర్సిటీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు.

ఉదయం పూట టిఫిన్ 9 గంటలకే అయిపోతుందనీ, మధ్యాహ్నం పూట కూరలు 1:30 వరకు, రాత్రిపూట 8:20 వరకు అన్ని అయిపోతున్నాయని అన్నారు.

మెస్ బిల్లులు మాత్రం విపరీతంగా పెంచి యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదన్నారు, బాలికలకు సంబంధించిన కామన్ మెస్ లో కూడా అన్నం బాగుండడం లేదన్నారు, అన్నం తినేటప్పుడు భోజనంలో చిన్న చిన్న పురుగులు వస్తున్నాయన్నారు, ఇంత జరుగుతున్న యూనివర్సిటీ వి.సి, సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం ప్రశ్నించారు. ఇప్పటికైనా యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి న్యాన్యమైన భోజనం అందించాలని, మెను ప్రకారం టిఫిన్, లంచ్ టైంలో ఒక గంట సమయం ఎక్కువ విద్యార్థులకు సమయం పెంచాలని, లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, వినయ్, రాజ్ కుమార్, సందీప్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు స్టే తో ఆగిపోయిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం.

జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి.

కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార ప్రక్రియను నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పుల్లూరి స్వప్న, అలియాస్ బొడ్డు స్వప్న ఎన్నిక చెల్లదంటూ పిటిషనర్ నాగం కృష్ణ కిష్టయ్య హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు న్యాయవాది పాదం రాజేందర్ వాదనలు వినిపిస్తూ జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళ కు రిజర్వు అయిందని, అయితే చైర్మన్ గా ఎన్నుకోబడిన మహిళ స్కూలు రికార్డ్స్ లో బీసీ వడ్రంగి గా ఉండగా, తర్వాత తప్పుడు ఎస్సీ క్యాస్ట్ సర్టిఫికేట్ పొందారని, దీనిపై పలుమార్లు సంబంధిత అధికారులకి ఫిర్యాదులు చేశాం అని తెలిపారు, అదే విధంగా తన కులముపై సమగ్ర విచారణ జరపాలని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నికైన మహిళ కులం నిర్ధారణ పై విచారణ చేసి రెండు రోజుల్లో కోర్టుకు నివేదిక అందజేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్ రెడ్డి సంబంధిత కలెక్టర్ ని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటివరకు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార ప్రక్రియను నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# దివ్యాంగ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రామిడి సంజీవరెడ్డి

జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి.

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రాఘవేంద్ర సిమెంట్ ఐరన్ హార్డ్ వేర్ షాపు యజమాని రామిడి సంజీవరెడ్డి రమ్య దంపతుల కుమారుడు రామిడి రమణారెడ్డి 17వ పుట్టినరోజు సందర్భంగా సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా రామిడి సంజీవరెడ్డి కుమారుని పుట్టినరోజు పిల్లలందరికీ భోజనం ఏర్పాటు చేసి

20 వేల రూపాయలను ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు కి అందించారు. వచ్చి రాములు మాట్లాడుతూ వారి కుటుంబ




సభ్యులందరికీ కూడా మా పేరెంట్స్ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు

# ఫార్మసీ లో శ్రీ రమ్య కు డాక్టరేట్

(హనుమకొండ జోర్దార్ ప్రతినిధి )

కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ విభాగం లో శ్రీ రమ్య తన యొక్క పరిశోధన “డిజైన్, సింథసిస్ అండ్ స్క్రీనింగ్ ఆఫ్ న్యూ హెటెరోసైక్లిక్ కాంపౌండ్స్ ఫర్ న్యూరో డీజనరేటివ్ డిసార్డర్స్” అనే అంశం పై మూడు స్కీమ్లులు గా కొత్త మాలిక్యూల్స్ ను ఒక ఒక్క స్కీమ్ కు 15 మాలిక్యుల్స్ చొప్పున కనుగొని వాటిని అల్జీమర్స్ మరియు పార్కిన్సన్స్ రోగాల పై వాటి పని తనాన్ని పరిక్షించడమైనది. వీటి తో పాటు ఈ మాలీక్యూల్స్ యొక్క యాంటీఆక్సిడెంట్ మరియు యాంటిమైక్రోబియల్ ప్రోపర్టీ కూడా పరీక్షించడం జరిగినది. శ్రీ రమ్య యొక్క %ాష్ట్ర.ఊ% ఓపెన్ వైవ-వాస్ ను 02.12.2024 న ఎక్సటర్నల్ ఎగ్జామినర్ గారి సమక్షంలో నిర్వహించి డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ- ఆచార్య గాదె సమ్మయ్య గారు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య రాజేందర్ కట్ల గారికి రికమెండ్ చేశారు. తోటకూర శ్రీ రమ్య గారు తన పరిశోధనలో కనబరిచిన కృషి కి ఫార్మసీ విభాగం లో డాక్టరేట్ ప్రధానం చేయడం జరింగింది. తన పరిశోధన ను ఆచార్య గాదె సమ్మయ్య, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ పర్యవేక్షణ లో పూర్తి చేసి 15 పబ్లికేషన్స్ ను వివిధ నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ జర్నల్స్ లో ప్రచురించారు. ఈ సందర్భంగా ఆచార్య గాదె సమ్మయ్య గారు తన శిష్యురాలైన డా. టీ. శ్రీ రమ్య ను



అభినందించి ఆశీర్వదించారు. ఆచార్య సమ్మయ్య గారి కింద ఇప్పటి వరకు 9మంది %ాష్ట్ర ఊ% పూర్తి చేశారు మరియు 8మంది పరిశోధన చేస్తున్నారు. ఆయనకు వివిధ నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ జర్నల్స్ లో 85కు పైగా పబ్లికేషన్స్ ఉన్నాయి.

# బస్సు షెల్టర్ ను ప్రారంభించిన ఏరియా.. జి.ఎం. షాలేం రాజు

**మాతా శిశు ఆసుపత్రి రోగులకు ఊరట..**

**భద్రాద్రి జోర్ధార్ ప్రతినిధి.**

రామవరం పరిసర ప్రాంతా ప్రజలు,మరియు సింగరేణి కార్మిక కుటుంబాలు, వారి అవసర నిమిత్తము అలాగే సమీప గ్రామ ప్రజలు, మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని తిరుగు ప్రయాణం చేసే వరకు (బస్సు షెల్టర్ )రెస్ట్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్నారని, ఎండ, వాన నుండి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ, రామవరం, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు, సింగరేణి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని, రామవరం పట్టణ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ప్రజల శ్రేయస్సు కొరకు, బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఈ యొక్క నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసిన ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, బృందాన్ని అభినందించడం జరిగింది. ప్రజలకు బస్సు షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్న విషయం పాత్రికేయ మిత్రుల ద్వారా సింగరేణి ప్రెస్మీట్లో,తెలిసిన వెంటనే జిఎం శాలెం రాజు తన దయార్ద్ర హృదయాన్ని చాటుకున్నారు. సివిల్ అధికారులను హాస్పిటల్ ఎదురుగా,బస్సు షెల్టర్ నిర్మించుటకు అనువైన స్థలమును గుర్తించి,బస్సు షెల్టర్ ను నిర్మించవలసిందిగా ఆదేశించడం జరిగిందని,



సింగరేణి కార్మికులు బొగ్గు ఉత్పత్తిలో తగు రక్షణ చర్యలుపాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం తో పాటు, ఏరియ యూనియన్ నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు, మాతా శిశు ఆసుపత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల ఆలయ హుండీ లెక్కింపు

**ముధోల్ జోర్ధార్ ప్రతినిధి**

ముధోల్ మండలం ఆష్టా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామాలయం హుండీ లెక్కింపు చేపట్టామని శ్రీరామాలయ కమిటీ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి తెలిపారు. శ్రీరామచంద్రుడి ఆలయంలో శనివారం హుండీ లెక్కింపులో 24163 రూపాయలు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఒక్కరోజు భక్తులు హుండీలో వేశారని పేర్కొన్నారు. ఆలయ లెక్కింపులో కమిటీ చైర్మన్ సంతోష్ రెడ్డి, వైస్ చైర్మన్ నల్ల సుకన్య రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, విడిసి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం విశ్వకర్మ సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, సంఘ సభ్యులు రామాలయ కమిటీ చైర్మన్ సంతోష్ రెడ్డి కి, రామాలయ కమిటీ సభ్యులను సన్మానించారు. అనంతరం మహానంద సరస్వతి స్వామివారి శిలాఫలక ఆవిష్కరణ చేశారు. చైర్మన్ మాట్లాడుతూ ఆష్టా గ్రామ రామాలయం నియోజకవర్గంలో మహా పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించిన ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ రామచంద్రుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో



ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్, రావుల పోశట్టి, మాజీ ఎంపీటీసీ సునీత పోశట్టి, అశోక్, బొంగు సాయిలు, సూర్గుల శ్రీనివాస్, మిద్దె సాయిలు, బాలాగారి ముత్యం, శంబు భోజనం పెంటన్న, గురు స్వామి సునీల్, శివ ప్రసాద్, గంగా ప్రసాద్, చిన్నబ్రహ్మం ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి నెలకు 15 వేల జీవన భృతి ఇవ్వాలి.

**ఆటోలు బందు పెట్టి, నిరసన తెలిపిన ఆటో డ్రైవర్లు.**

**బెల్లంపల్లి జోర్ధార్ ప్రతినిధి:**

ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి నెలకు 15 వేల జీవన భృతి ఇవ్వాలని, మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రం ఐబి లో ఆటో డ్రైవర్లు ఆటోలు బంద్ పెట్టి శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు యూనియన్ అధ్యక్షులు ఎండి అబీబ్ పాషా మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు నష్ట పోతూ, 60 మంది ఆటో డ్రైవర్లు ఇప్పటివరకు ఆత్మహత్య చేసుకుని చనిపోయిన, ప్రభుత్వం పట్టించుకోకుండా, మొండి వైఖరికి అవలంబిస్తున్నందుకు నిరసనగా, తెలంగాణ రాష్ట్ర నాన్ పొలిటికల్ జేఏసీ ఇచ్చిన బందు పిలుపులో భాగంగా తాండూర్ మండల ఆటో కార్మికులు అందరూ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్లకు నెలకు 15 వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని, లేదా 1000 కోట్ల రూపాయలతో ఆటో



కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చాంద్ ఖాన్, కొత్త శంకర్ , పల్లె వెంకటేష్,ఒరగంటి శుభాకర్ , రఫీ ఖాన్, విద్యాసాగర్, వాసాల సాయి, రామకృష్ణ, జపతి సతీష్, తాండూరు మండల ఆటో కార్మికులందరూ పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ప్రభుత్వ అధికారులు విధులు నిర్వహించడంలో అలసత్వం**

**ఎమ్మెల్యే తీరు వలన నర్సంపేట అభివృద్ధి అంధకారం**

**అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్న నర్సంపేట పోలీసులు.**

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**నర్సంపేట జోర్ధార్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా నర్సంపేట సిటిజన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ

అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్న నర్సంపేట నియోజకవర్గం నేడు వెనుకబడటం దురదృష్టకరంఅని,మార్పు కోసం నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకు సఖ్యత లేనట్టు నటిస్తూ..చీకటి ఒప్పందాలతో ముఖ్యమంత్రి,ఎంఎల్ఏ ప్రజలను మోసం చేస్తున్నారని,6 గ్యారంటీల హామీల అమలుకు నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు దిక్కు ఎవరు.? నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి విస్మరించి

కేవలం అవినీతి అక్రమ కేసులు పోలీస్ రాజ్యం మాత్రమే నడుస్తుందని ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని భయపెట్టలేరన్నారు. అధిక వర్షాలతో పంటలు నష్టపోతే రైతులను ఓదార్చిన నాయకుడు లేడు ఒక్క రూపాయి కూడా పంట నష్టపరిహారం అందివ్వలేదని,గతంలో ఎమ్మెల్యే గా పంట నష్టపరిహారం కింద కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి పార్టీలకతీతంగా రైతాంగాన్ని ఆదుకున్నానని,అభివృద్ధి కోసం నేను తీసుకువచ్చిన నిధులకు జీవోలను దొంగ జీవోలు అని నాపై పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టారు కదా ఇప్పటివరకు ఏం చేశారు ఎందుకు తేల్చలేక పోతున్నారని ప్రశ్నించారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో తీసుకొచ్చిన నిధులను సొంత కాంట్రాక్ట్ సంస్థతో పనుల చెపిస్తున్నాడని, ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా ప్రతి గిరిజన తండాకు మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లను మంజూరు చేపిస్తే వాటన్నింటినీ రద్దుచేసి, పనులను ఆపివేయడం జరిగిందని కేవలం లాభాల కోసం తన సొంత కాంట్రాక్టర్ సంస్థలతో మళ్లీ టెండర్లు పిలిపించు కోవడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో పలు గ్రాంట్ (సిఆర్ ఆర్,ఎంఆర్ఆర్,పిఎంజెఎస్ వై),ల ద్వారా అనేక నిధులను నియోజకవర్గానికి మంజూరు చేయించడం జరిగిందని, మెడికల్ కళాశల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేగా గౌరవించకుండా అరెస్టు ఏమిటని అన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి 20ఎకరాలు భూదానం చేసి సహకరించిన దొడ్డమోహన్ రావును గౌరవించకపోవడం



కాంగ్రెస్ పార్టీ నాయకుల అహంకారానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వ అధికారులు విధులు నిర్వహించడంలో ప్రదర్శిస్తున్నారని అన్నారు.

7కోట్ల రూపాయిలు నిధులు తీసుకొచ్చి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి ఆర్ ఎఫ్ ఓ ఆర్ ఏరియాల గిరిజనులకు ఉచిత కరెంట్, ట్రాన్స్ఫార్మర్ల కోసం ఈ తీసుకువచ్చామని,బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో నెంబర్ 346 ద్వారా రూ.75 కోట్లతో ప్రత్యేకంగా నర్సంపేట నియోజకవర్గానికి వ్యవసాయ యాంత్రీకరణ ప్రాజెక్టును తీసుకురావడం జరిగింది. అందులో రూ.16 కోట్లు ఖర్చు చేయగా,మిగతా రూ. 59 కోట్ల నిధులు వెనుకకు పోవడం దురదుష్టకరం దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 6 వేల మంది రైతులు లబ్దీపొందారని,రైతులకు ఉపయోగపడే ఈ సబ్సిడీ పైలెట్ ప్రాజెక్టును ఆపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ డి ఎఫ్ గ్రాంట్ కింద వివో మహిళా కమ్యూనిటీ భవనాలు, కల్వర్టులు,చర్చీలు,మజీద్ ల మరమ్మత్తు పనులు మొదలగునవి గాను మంజూరైన రూ.44 కోట్ల నిధులను నిలిపివేయడం నియోజకవర్గ అభివృద్ధిని నిరోధించడం కదా అని ప్రశ్నించారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**నిరసన తెలిపి బైక్ ర్యాలీ నిర్వహించిన బిజె వై ఎం నాయకులు.**

**బెల్లంపల్లి జోర్ధార్ ప్రతినిధి:**

గత ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, హామీ ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ, నిరసన తెలుపుతూ, బెల్లంపల్లి పట్టణంలో బిజె వైఎం నాయకులు శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

అంబేద్కర్ చౌరస్తా వద్దా నిరసన కార్యక్రమం చేపట్టి, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ బైక్ ర్యాలిని మాజీ ఎమ్మెల్యే ఆమ్రాజుల శ్రీదేవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు పట్టి వెంకట క్రిష్ణ మాట్లాడుతూ, ఉద్యోగాల పేరిట, నిరుద్యోగం పేరిట, గత బి ఆర్ ఎస్ పార్టీ మోసం చేస్తే, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే బాటలో యువకులను, మహిళలను, రైతులను,మోసం చేస్తుందని, నిరుద్యోగ యువతకి నిరుద్యోగ భృతి నెలకి 4 వేలు ఇస్తానని, మహిళలకు నెలకు 25 వందలు ఇస్తానని, సంవత్సరం గడుస్తున్నా ఇవ్వలేకపోయిందని, రైతుల రుణమాఫీ, ఉచిత గ్యాస్, 5 లక్షల భరోసా కార్డు, మండలంలో జాతీయ పాఠశాల, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, ఇలా 6గ్యారంటీలలో పాటు బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్న మంచినీటి సమస్య, రోడ్ల మరమ్మతు, పారిశుధ్య సమస్యలు నేరవర్చే బాధ్యత కాంగ్రెస్ ఎమ్మెల్యే వినోద్ మీద ఉందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, బెల్లంపల్లిలో ఉండి ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలుపుకోక పోతే బెల్లంపల్లి నియోజకవర్గంలో వినోద్ ని తిరగనివ్వమని హెచ్చరించారు.







బెల్లంపల్లిలో ఉన్న నిరుద్యోగ యువకులు, మహిళలు, రైతులు ఇచ్చిన హామీల అమలుకై వినోద్ ని ప్రశ్నించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు 420 పార్టీలే అని, కేవలం పేద ప్రజలను మోసం చేసి కోట్లు కూడపెట్టుకోవడం వారి ఏజండా అని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మద్దని అన్నారు.

వినోద్ కి మంత్రి పదవి మీద ఉన్న ధ్యాస బెల్లంపల్లి నియోజకవర్గం ప్రజల మీద లేదని అన్నారు.

కోట్ల రూపాయల ఆస్తులు ఉన్న వినోద్ ఎస్సీ నియోజకవర్గంలో పోటీ చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఇచ్చిన మాట తప్పినందుకు నైతిక బాధ్యత వహిస్తూ వినోద్ బాధ్యతగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు నెరవేర్చే వరకు రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేవైఎం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బొలిశెట్టి అశ్విన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల హేమాజీ, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు దార కళ్యాణి, కొంక సత్యనారాయణ, బేర రామన్న యాదవ్, శైలేందర్ సింగ్, భరత్, బుడిమే విజయ్, కేశవరెడ్డి, చిలువేరు శేషగిరి, మహిళ నాయకురాలు గోమాస కమల, సంగీత సీథాల్, సుమ, స్రవంతి, శనిగారపు శ్రావణ్, చిరంజీవి, కల్లేపల్లి నవీన్, ఎరుకల నర్సింగ్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయ నాయకుల యాడ్స్ నిర్లక్ష్యం

**: విలేకరుల కృషిని అవమానపరుస్తున్న తీరు**

డిసెంబర్ రాగానే ప్రతి విలేకరి తన సంస్థకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో, రాజకీయ నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటాడు. సంస్థకు ఆర్థిక స్థిరత్వం తెచ్చేందుకు వారు చేసే ఈ కృషిని, రాజకీయ నాయకులు తమ నిర్లక్ష్య ధోరణితో అవమానపరుస్తున్నారు.

**తమ ప్రచారానికి ఫ్రీ సేవలు:**

సంవత్సరమంతా, జర్నలిస్టులు రాజకీయ నాయకుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రభుత్వ ప్రాజెక్టులు వీటన్నింటినీ మీడియా ఎత్తిపొడుస్తుంది. కానీ డిసెంబర్ నెలలో యాడ్స్ కోసం అడిగితే, నాయకులు తమ స్వార్థమే ముందు పెట్టుకుని జర్నలిస్టుల్ని 'రేపు రా, మాపురా' అంటూ తిప్పడం మాత్రమే చేస్తారు.

**నిర్లక్ష్యపు ధోరణి:**

రాజకీయ నాయకులు పత్రికా స్వేచ్ఛను ఉపయోగించుకోవడంలో మాత్రం ముందుంటారు. కానీ, విలేకరుల నిస్వార్థ కృషికి గౌరవం ఇవ్వడం, సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో సహకరించడం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. మేం సపోర్ట్ చేస్తాం అంటూ మాటలు చెబుతూ, ఆచరణలో మాత్రం తీరుతెన్నులు చూపడం లేదు.

యాడ్స్ కోసం విలేకరుల ఆరాటం:
ప్రతి విలేకరి డిసెంబర్ రాగానే యాడ్స్ కోసం తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తుంటే, రాజకీయ నాయకుల తీరుపై కోపం కట్టలు తెంచుతుంది. సంస్థలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నడుస్తున్న జర్నలిస్టులపై ఈ విధమైన వ్యవహారం సరైనదా?

**నాయకులు తీరును మార్చుకోవాలి:**

రాజకీయ నాయకులు జర్నలిస్టుల కృషిని గౌరవించకపోతే, అది మరింత నిరాశ కలిగించే అంశంగా మారుతుంది. మీరెందుకు ఉన్నారు? మీ ప్రచారానికి మీరు బతిమాలే మీడియాను చివరికి తిరస్కరిస్తారా? అనే ప్రశ్నలు వారిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. జర్నలిస్టుల



హక్కులకు గౌరవం ఇవ్వడం, వారి కృషికి సరైన ప్రతిఫలం ఇవ్వడం రాజకీయ నాయకుల బాధ్యత.

**""మీడియా లేకపోతే, మీరు ఉన్న మాటే ప్రజలకు ఎలా తెలుస్తుంది""?**

మీ నిర్ణయాలను గౌరవించే ముందు,మీ వైఖరిని మార్చుకోవడం రాజకీయ నాయకుల బాధ్యతగా ఉండాలి.

# లంచం ఇచ్చిన తీసుకున్న నేరం

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**(జోర్ధార్ ప్రతినిధి హనుమకొండ)**

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేది నుండి 9వ తారీకు వరకునిర్వహిస్తున్నఅవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి కివ్యతిరేకంగా విద్యార్థులకు అవగహన కల్పించడం కోసం ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కాలేజీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాస రచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగాశనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో




బహుమతి ప్రధానం చేశారు. ఈ వారోత్సవాల సందర్భంగా అవినీతికి పాల్పడినప్రభుత్వఅధికారిపై ఫిర్యాదు చేయడంతో కోర్టు సాక్ష్యాన్ని ఇవ్వడంతో అవినీతి అధికారికి ఒక సంవత్సరం జైలు శిక్ష పడటంలో నిలిచిన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ప్రాంతానికి చెందిన బాలేం వీరబద్రం ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసిబి డి. ఎస్పీ సాంబయ్య, ఇన్స్ స్పెక్టర్లు సాట్ల రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు